www.prajasakti.com
ప్రజాశక్తి
5
ఆదివారం 14 జనవరి 2024
తిరుపతి



16న కైలాసగిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 16వ తేదీ మంగళవారం కైలాసగిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి యేటా సంక్రాంతి మరుదినం కనుమ పండుగ రోజున కైలాసగిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా గిరిప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నారు. కైలాసగిరుల్లో కొలువైన సకల దేవతా గణాలను మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారు ఆహ్వానించనున్నారు.

సర్కార్‌పై నిరసన.. కోటి సంతకాల సేకరణ..

- భోగి మంటల్లో ఎస్మా ప్రతులు దగ్ధం
- 33వ రోజుకు అంగన్వాడీల సమ్మె

తిరుపతిలో భోగీ మంటల్లో ఎస్మా కాపీలను దగ్ధం చేసిన అంగన్వాడీలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: చర్చల పేరుతో కాలయాపన చేయడమే కాకుండా అంగన్వాడీలను బెదిరింపులకు గురిచేయటం, ఎస్మాను ప్రయోగించడం వంటి చర్యలను నిరసిస్తూ తిరుపతి నగరంలో మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం భోగి మంటలలో ఎస్మా ప్రతులను అంగన్వాడీలు దగ్ధం చేశారు. సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీ కార్యకర్తలు తమ సమ్మె శిబిరం వద్ద సంక్రాంతి ముగ్గులను ఆకర్షణీయంగా వేశారు. ముగ్గుల మధ్యలో భోగిని పెద్ద ఎత్తున పేర్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ ఆరుసార్లు చర్చలు జరిపిన ప్రభుత్వం ఎందుకు సమస్యను పరిష్కరించలేదని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల సహనానికి పరీక్ష పెడుతున్నారన్నారు. ఈ పోరాటంలో తనది పైచేయిగా ఉండడానికి జగన్మోహన్ రెడ్డి ఆరాటపడుతున్నారని, తాను ప్రజలతో వ్యవహరిస్తున్నానన్న స్పృహను మర్చిపోయి శత్రువులతో మాట్లాడుతున్నట్టు వైసిపి ప్రభుత్వ వైఖరి ఉందని అన్నారు. పది రోజుల్లో డ్యూటీలలో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని కొత్త వారిని ఎంపిక చేస్తామని, ప్రభుత్వం ప్రకటిస్తున్నదని, ఎస్మాని ప్రయోగించారని, అనేక ఇబ్బందులకు గురిచేసారని గుర్తుచేశారు. చర్చల పేరుతో అంగన్వాడీ యూనియన్ నేతలను పిలిచి సమస్యల పరిష్కారం కంటే వారిని అవమానం చేసే శాతమే ఎక్కువగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న విధానాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని రాబోయే రోజుల్లో కార్మికులు ప్రత్యక్ష పోరాటాల్లోకి వస్తారని ప్రకటించారు. సమస్యకు ఉన్న తీవ్రత దష్ట్యా సామాన్యుల పట్ల సానుకూలంగా ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణను చేపట్టనున్నామని వివరించారు. వీరికి ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి ఈఎస్.కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ వారి బందం మద్దతును ప్రకటించారు. సిఐటియు నాయకులు టి.సుబ్రహ్మణ్యం, కె.వేణుగోపాల్, తంజావూరు మురళి, పార్థసారథి, హరి అంగన్వాడీలు పాల్గొన్నారు

శ్రీకాళహస్తి: తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 33వ రోజుకు చేరుకుంది. శుక్రవారం అంగన్వాడీ నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన మలి దఫా చర్చలు కూడా విఫలం కావడంతో అంగన్వాడీలు భోగి మంటలు, ముగ్గులు వేసే తమ నిరసన తెలియజేశారు. సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టీయూ నాయకులు సక్కుభాయమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: అంగన్వాడీ డిమాండ్లు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ నాయకులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో శనివారం రేణిగుంట మంచినీళ్ళ గుంట పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద అంగన్వాడీలు సమ్మె 32వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌కు కోటి సంతకాలతో కార్యక్రమాలపైన నాటికలు ప్రదర్శించారు. అనంతరం ఎస్మా జీవోకాపీలను దగ్ధం చేశారు. యూనియన్ రేణిగుంట ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ధనమ్మ భాగ్యలక్ష్మి, అంబికా, విజయలక్ష్మీ, సిఐటియు నాయకులు హరినాథ్, వెంకట రమణ, సెల్వరాజ్, యుటిఎఫ్ నాయకులు సురేష్, రేణుక మద్దతు తెలిపారు.

కోట: అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మలీలమ్మ ఆధ్వర్యంలో సమ్మె శిబిరం వద్ద భోగిమంటల్లో ఎస్మా జీవోకాపీలను దగ్ధం చేశారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

వెంకటగిరి: అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 33వ రోజుకు చేరింది. శిబిరం వద్ద భోగి మంటలు వేసి ఆ మంటల్లో ఎస్మా చట్టం జీవో కాపీలను అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డీపల్లి చెంగయ్య, యూనియన్ అధ్యక్షులు ఏ.మంజుల, కార్యదర్శి స్వరూపరాణి, మండలాధ్యక్షులు సుభాషిని పాల్గొన్నారు.

గూడూరు టౌన్: పట్టణంలోని అంగన్వాడీలు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 33వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం ముందు వివిధ రకాల రంగులతో సంక్రాంతి ముగ్గుల మధ్య భోగి మంటలు వేసి అందులో ఏస్మా జీవోలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అంగన్వాడీలు ఏ.ఇంద్రావతి, బిఎస్. ప్రభావతి, సిఐటియు నాయకులు బివి.రమణయ్య, ఎస్.సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

సత్యవేడు: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత 32 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలు సత్యవేడులో శనివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఎస్మా ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేసి నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు రమేష్, మురళి, అంగన్వాడీలు నిర్మల, భువన, సరళ, శాంతి పాల్గొన్నారు.

పిచ్చాటూరు: సిఐటియు నాయకులు ఎన్.నాగరాజు, ఇంద్రరాణి, రాజేశ్వరి, గ్లోరి, సబియా ఆధ్వర్యంలో ఎస్మా ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు.

పుత్తూరు: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట 33వ రోజు సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో 33 అంకె ఆకారంతో అంగన్వాడీలు కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద రంగురంగుల ముగ్గులు, గొబ్బిళ్లు పెట్టి భోగి మంటల్లో ఎస్మా ప్రతులను దగ్ధం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్, దళిత గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి వై నందయ్య, మునికుమారి, విజయకుమారి, ధనమ్మ, రాధా, పద్మజ పాల్గొన్నారు.

చంద్రగిరి: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న ఆందోళనలో భాగంగా ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన ఏస్మా నోటీసులను శనివారం భోగి మంటల్లో వేసి దగ్ధం చేస్తూ నిరసన తెలియజేశారు. లక్ష్మి, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

పిచ్చాటూరులో..

సత్యవేడులో..

చంద్రగిరిలో..

గూడూరులో..

కళ తప్పుతున్న సంక్రాంతి

- హరిదాసులేరి...?
- ఆ గంగిరెద్దుల రంకెలెక్కడ...?

ప్రజాశక్తి- తిరుపతి సిటి:
సంక్రాంతి అంటే తెలుగువారికి ముఖ్యమైన పండుగ వీధివీధిన, ప్రతి ఇంటి ముందు రంగురంగుల రంగవల్లిలు, గొబ్బెమ్మలు, హరిదాసులు కీర్తనలు, అందంగా ముస్తాబైన గంగిరెద్దుల రంకెలు, చెరుకులు, మామిడి తోరణాల అలంకరణలతో పాటు బోగిమంటలతే ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కల్గించే రీతిలో పండుగ జరిగేది.. రాను.. రాను.. అవి అన్ని కనుమరుగువుతున్నాయని అన్నారు. హరిదాసులు అనే వారే కరువయ్యారు. గంగిరెద్దులు రంకెలు మూగబోయాయి. కళకళలలాడే పల్లెల్లో సైతం సంక్రాంతి కళ తప్పుతుండడం శోచనీయం.

పాతికేళ్ల క్రితం సంక్రాంతి అంటే సంతోషం. అనుబంధం. అభిమానం. ఆత్మీయత, అనురాగం కలబోసిన పండుగ. చేతికొచ్చిన వరి పంటను కోత కోసి, కుప్పలూడ్చి, ఇళ్లకు చేర్చి, పక్కానికొచ్చిన చెరుకు పంటను బెల్లంగా మార్చి చేతికందిన పంటల ఆనందంతో రైతుబిడ్డలు, కూలీలు ఆనందంగా చేసుకునే పండుగ సంక్రాంతి. సంక్రాంతి పండుగ అంటే ప్రతి పల్లెలో ఆనంద హేళీ. నాలుగు రోజుల పాటు జరుపుకునే అతిపెద్ద పండుగ. కొత్త అల్లులు, కోడళ్లు, బావ బామర్థులు, అత్తామామలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరు ఒక చోట చేరి జరుపుకునే ఆనంద హేళి. ప్రతి ఇంటి ముందు మామిడి తోరణాలు, చెరుకు గడుల ఆలంకరణ, రంగురంగుళ ముగ్గులు, ముగ్గ మధ్యన పూలతో అలంకరించిన పేడతో తయారు చేసిన గొబ్బమ్మలు, భోగి మంటలు, ప్రతి అమ్మాయి పదహారు అణాల ఆడపడుచులా ముస్తాబై అలంకరణలు చేస్తూ, మరోపక్క హరిదాసులు తలపైముంత పెట్టుకుని, చేతితో తాంబుర వాయిస్తూ వేకువజామునే సూర్యుడు కంటే ముందే ఇంటి ముందకు చేరుకుని హరికీర్తనలు పాడుతుంటారు. మరో పక్కల డూ డూ బసవన్న అంటూ సన్నాయి వాయిస్తూ అందంగా అలంకరించిన గంగిరెద్దులను వీధుల్లో తిప్పుతూ అయ్యవారికి దండం పెట్టు.. అమ్మవారికి సలామ్ చేయి అంటూ గంగిరెద్దుల ఆటలు. మరో పక్క పిల్లలంతా కలిసి గాలిపటాలు ఎగురవేస్తారు. తొడు అళ్లులంతా ఆరబయట అరుగుమీద కుర్చోని మరదళ్లను ఆటపట్టిస్తూ, కొత్త అల్లులకు తలంటి స్నానాలు చేయిస్తూ, భోగిమంటలు వేస్తూ ఎంతో హుషారుగా పండుగ జరుపుకుంటారు. మరుసటి దినం సంక్రాంతి రోజున ఇంటిల్ల పాది ఉదయాన్నే లేచి తలంటి స్నానాలు చేసి, ఇళ్లంతా అలంకరించి, పెద్దలకు, పితృదేవతలకు తర్పనం చేస్తారు. పిండివంటలు వండి ఆరగిస్తారు. గొబ్బిల్ల పాటలు పాడుతూ గొబ్బితడుతూ ఆ రాత్రంతా తొక్కుడు బిల్లు, కబాడి, ఇతర గ్రామీణ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంతోషంగా జరుపుకుంటారు.

మరిసటి దినం కనుమ రోజు ఇంటి ముందు ఉన్న గోవులను శుభ్రం చేసి, వాటికి రంగులు పూసి, రంగురంగుల కాగితాలతో, తళకు తోరణాలు చుట్టి అలంకరిస్తారు. ఊరిలో ఉన్న పశు వులన్నిటిని ఒక చోట చేర్చి చుట్టు తిప్పుతారు. కాటంరాజు దేవుడికి పొంగళ్లు పెట్టి, సంవత్సరం అంతా తమ పశువులును, కుటుంబాన్ని కాపాడి, పాడిపండలతో గ్రామాలు పచ్చగా ఉండేలా చూడాలని పూజలు చేస్తారు. కొన్ని ఊళ్లల్లో జల్లికట్టు నిర్వహిస్తారు. మరికొన్ని ఊర్లలో కోడి పందాలను నిర్వహిస్తారు. ఆ మరుసటి రోజు దూడలకు పండుగ చేస్తారు. ఇలా నాలుగు రోజుల పాటు పండుగ జరుపుకునేవారు. రాను రాను.. ఆ కళ తప్పుతోంది. పదేళ్ల క్రితం వరకు కాస్తో కూస్తో సంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగ. కాస్త కనుమరుగవుతోంది. పోటీ ప్రపంచంలో ఉరుకులు పరుగులు జీవనానికి అలవాటుపడ్డ యాంత్రిక జీవితానికి అలవాటు పడ్డ ప్రజలు ఆనందానికి దూరమవుతున్నారు. మూడు నాలుగు రోజుల పాటు వరస సెలువులు వస్తాయనే ఉద్దేశంతో సొంతూర్లకు వచ్చి పోవడం, తూతూ మంత్రంగా భోగి మంటలు వేయడం, అక్కడక్కడ జల్లుకట్టు నిర్వహించడం తప్ప, గంగిరెద్దులు, హరిదాసులు, పొంగళ్లు, తదితరవి ఆగుపించడమే లేదు. సాంప్రదాయ పండుగలో సైతం సాంకేతికను జోడించి, కొత్త పద్ధతుల్లో సినిమాలు, షికార్లు, బైక్‌రేసులు, ట్యాబులతో ఆటలకు పరమితమవుతున్నారు. కాస్తోకూస్తో సమయం దొరికితే షాపింగ్‌లకు సమయాన్ని కేటాయిస్తున్నారు. ఇక పాతకాలపు సంప్రదాయ పద్ధతుల్లో పండగ జరుపుకోవడం ఎక్కడ...? పెద్దలు సంక్రాంతి సంబరాల గురించి, పండగ విశిష్టత గురించి పిల్లలకు వివరించి, గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.మునికష్ణ నాయుడు ఆధ్వర్యంలో శనివారం తిరుపతి నగరంలోని నేతాజీ వీధి, గాంధీ వీధి తదితర ప్రాంతాలలో చిరువ్యాపారమే జీవనాధారంగా కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులకు ఎండకు, వానకు రక్షణగా ఉచితంగా గొడుగులు అందజేయడం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునికష్ణ నాయుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్‌జోన్స్ పుట్టినరోజు సందర్భంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. లయన్స్ క్లబ్ స్థాపించి దాదాపు 105 సంవత్సరాలు పైబడి సేవే లక్ష్యంగా పనిచేస్తూ ఎంతోమంది పేదలకు తన వంతు బాధ్యతగా ఉచితంగా సేవలందిస్తున్న సేవాసంస్థ లయన్స్ క్లబ్ తెలిపారు. అన్నదానాలు, కంటి పరీక్షలు, చికిత్సలు, డయాబెటిక్ పరీక్షలు, వద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేదవిద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తున్నదని తెలిపారు. ఒక్కరితో ప్రారంభమైన ఈ సేవా సంస్థ ఈనాడు దాదాపు 15 లక్షల మంది సభ్యులతో 200 దేశాలకు పైగా క్లబ్బులను ఏర్పాటు చేసి తన సేవా కార్యక్రమాలను అందించడం జరుగుతోందన్నారు. క్లబ్ కార్యదర్శి ముబారక్ బాషా, ట్రెజరర్ వినోద్, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

'ఓలా'లో ఫెస్టివల్ ఆఫర్లు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: సంక్రాంతి పండుగ ప్రారంభానికి గుర్తుగా 'ఓలా' ఎలక్ట్రిక్ రూ.15వేలు వరకు విలువైన హార్వెస్ట్ ఫెస్టివల్ ఆఫర్లను ప్రకటించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఆఫర్ జనవరి 15వ తేదీ వరకు అమలులో ఉంటుంది. ఈ ఆఫర్‌లో భాగంగా ఎస్1 ప్రో, ఎస్1 ఎయిర్ కొనుగోలుపై రూ. 6,999 వరకు పొడిగించిన బ్యాటరీ వారంటీ, రూ.3వేల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్, ఆకర్షణీయమైన ఫైనాన్స్ డీల్‌లు ఉన్నాయి. అదనంగా ఎస్1 ఎక్స్‌ం ఫ్లాట్ రూ.20వేల తగ్గింపుతో రూ.89,999ల వద్ద అందుబాటులో ఉంటుంది. క్రెడిట్ కార్డ్ ఈఎంఐతో రూ.5వేల వరకు తగ్గింపును పొందవచ్చు. అయితే, ఇతర ఫైనాన్స్ ఆఫర్‌లలో జీరో డౌన్ పేమెంట్, నో-కాస్ట్ ఈఎంఐ, జీరో-ప్రాసెసింగ్ ఫీజు 7.99 శాతం తక్కువ వడ్డీ రేట్లు వంటి ఇతర డీల్‌లు ఉంటాయి. ఓలా ఎలక్ట్రిక్ పోర్ట్ ఫోలియోను ఐదు ఉత్పత్తులకు విస్తరించింది. ఎస్1 ప్రో (2వ తరం) ధర రూ.1,47,499 కాగా, ఎస్1 ఎయిర్ ధర రూ.1,19,999.. అదనంగా ఎస్1ఎక్స్ మూడు వేరియంట్‌లలో పరిచయం చేసింది. ఎస్1 ఎక్స్‌ం, ఎక్స్1 ఎక్స్ (3కేడబ్ల్యూహెచ్), ఎస్1 ఎక్స్ (2కేడబ్ల్యూహెచ్) రైడర్‌ల అవసరాలను తీర్చనుంది. ఎస్1 ఎక్స్ (3కేడబ్ల్యూహెచ్), ఎస్1 ఎక్స్ (2కేడబ్ల్యూహెచ్) కోసం రిజర్వేషన్ విండో రూ. 999 వద్ద ఉంది. ఇది వరుసగా రూ. 99,999 రూ. 89,999 ప్రారంభ ధరలో అందుబాటులో ఉంటుంది.

తిరుపతి రైల్వే స్టేషన్‌కు 132 ఏళ్లు

ప్రజాశక్తి- తిరుపతి సిటి: ఆధ్యాత్మిక నగరం తిరుపతికి ప్రపంచ పటంలో ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడి సుదూర ప్రాంతాల నుంచి భక్తులను, యాత్రికులను చేరవేసేందుకు అతి ముఖ్యమైన రవాణామార్గం రైల్వే. తిరుపతి రైల్వేస్టేషన్‌కు 132ఏళ్ల చరిత్ర ఉంది. దాన్ని గుర్తు చేసుకుంటూ జనవరి 11న తిరుపతి రైల్వేస్టేషన్ 133వ వార్షికోత్సవాన్ని రైల్వే అధికారులు, సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు.

కలియుగ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వల్ల తిరుపతి నగరం అత్యంత ప్రసిద్ధిగాంచింది. తొమ్మిది శతాబ్దాల క్రితం రామానుజాచార్యులు తిరుమల వెంకటేశ్వరుని ఆలయాన్ని సందర్శించిన తర్వాత భక్తుల భద్రత, సౌకర్యార్థం తిరుమల (శేషచల) కొండల దిగువున ఒక పట్టణాన్ని స్థాపించడం చాలా అసరమని నమ్మారు. 1130 ఫిబ్రవరి 24వ తేదిన కొత్తగా స్థాపించిన స్థావరానికి గోవిందపట్నం అని పేరు పెట్టారు. తర్వాత అది రామానుజపురంగా పిలవబడింది. 13వ శతాబ్దం నుండి తిరుపతిగా పిలవబడుతోంది. తిరుమల కొండలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇతర రాజ్యాల నుంచి యాత్రికులు ఎక్కువగా కాలినడకనే వచ్చేవారు. కొద్దికాలం తర్వాత ఎద్దులబండ్లపై, గుర్రపు బండ్లపై రాకపోకలు సాగించేవారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వారు తిరుపతిలో తమ బండ్లను, ఎద్దులను కట్టేసి, వాటికి గడ్డి, నీళ్లు అందుబాటులో ఉంచి కాలినడకన తిరుమలకు వెళ్లి స్వామివారి దర్శనం అనంతరం తిరుపతికి చేరుకుని తిరిగి పయనమయ్యేవారు. రాను రాను స్వామివారి ఖ్యాతి ఖండాంతరాలు విస్తరించడంతో భక్తుల రాకపోకలు పెరిగాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి రవాణా సౌకర్యం కల్పించాలని అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం తిరుపతికి రైలు సౌకర్యం కల్పించింది. గోవిందరాజుస్వామి ఆలయానికి సమీపన రైలు నిలిపేందుకు ఒక స్టేషన్ అవసరమని బావించి స్టేషన్ నిర్మాణం చేపట్టి, 1891 జనవరి 11న తిరుపతి రైల్వేస్టేషన్‌ను ప్రారంభించారు. దక్షిణ బారత రైల్వే కంపెనీకి చెందిన మీటర్ గేజ్‌లైన్ 1891 జనవరి 11న ప్రారంభించబడింది. తిరుపతిని కవర్ చేసే గూడూరు- కాట్పాడి లైన్ తర్వాత కాలంలో బ్రాడ్‌గేజ్‌గా మార్చబడింది. ఇతర స్టేషన్లకంటే ఈ స్టేషన్‌కు ప్రత్యేకస్థానం ఉంది. ఎందుకంటే ఇది తీర్థయాత్ర స్థలం. 850 మీటర్ల ఎత్తులో ఉన్న తిరుమల కొండల శిఖరంపై వెలిసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి సమీపంలో ఉంది. ఈ స్టేషన్‌కు సమీపంలో శ్రీగోవిందరాజస్వామి ఆలయం, కపిలతీర్థం పుణ్యక్షేత్రం, తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వస్వామి వంటి ప్రముఖ ఆలయాలు అత్యంత సమీపన ఉన్నాయి. బహుషా ఇన్ని ప్రసిద్ధిగాంచిన ఆలయాలు చుట్టుపక్కలే ఉన్న ఏకైక స్టేషన్ ఇదే కావచ్చు. దీనికి కొద్ది దూరంలో దక్షణ కైలాసంగా పిలువబడే శ్రీకాళహస్తి, వినాయకస్వామి జన్మస్థలంగా చెప్పబడే కాణిపాకం, వెంకటేశ్వరాస్వామికి కల్యాణమైన నారాయణవనం వంటి ప్రసిద్ధి ఆలయాలు కూడా ఉన్నాయి. స్టేషన్ ప్రారంభ రోజుల్లో పదుల సంఖ్యలో ప్రయాణీకులు స్టేషన్‌కు వచ్చేవారు. కొన్ని రోజులకు రైలు రాకపోకలు పెరిగాయి. దీంతో వందల నుంచి వేలకు యాత్రికుల రాకపోకలు సంఖ్య పెరిగింది. ప్రస్తుతం రోజుకు కనీసం లక్ష మంది ప్రయాణీకులకు ఇతరాష్ట్రాల నుంచి తిరుపతి రైల్వేస్టేషన్‌కు రాకపోకలు సాగిస్తున్నారు.

తిరుపతి ఆధ్యాత్మిక ప్రాంతమే కాకుండా 8 విశ్వవిద్యాలయాలు (యూనివర్శిటీలు) గల ఏకైక నగరం, ఐసర్, ట్రిబుల్ ఐటిఐ వంటి ప్రముఖ విద్యాసంస్థలు నెలకొల్పబడ్డాయి. తిరుపతి విద్యాకేంద్రంగా కూడా ఎదుగుతోంది. స్విమ్స్ ఆసుపత్రి, బర్డ్ ఆసుపత్రి, ఆయుర్వేద ఆసుపత్రి, రుయా ఆసుపత్రి, టాటా క్యాన్సర్ ఆసుపత్రి, అరవింద ఐ ఆసుపత్రి, టిటిడి సెంట్రల్ ఆసుపత్రి, ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలతో పాటు అనేక ప్రయివేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు నిలియంగా వైద్యకేంద్రంగా కూడా ఎదుగుతోంది. రాయలసీమలోనే ప్రముఖ వ్యాపార కేంద్రంగా నిలుస్తోంది. తిరుపతికి సమీపంలోనే తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నయ్, కర్ణాటక రాజధాని బెంగుళూరు వంటి ప్రముఖ నగరాలు ఉండడంతో దీన్ని ప్రాముఖ్యత మరింత పెరిగింది. దేశం నలుమూలల నుంచి తిరుపతి రైల్వేసౌకర్యం ఉంది. ఒక ప్లాట్‌ఫామ్‌తో రోజుకు ఒక రైలు వచ్చే స్టేషన్‌గా తిరుపతి దినదినాభివృద్ధి చెంది నేడు 8 ప్లాట్‌పామ్‌లతో రోజుకు కనీసం 62 రైలు రాకపోకలు సాగిస్తున్నాయి. తిరుపతి రైల్వేస్టేషన్ పర్యావరణ అనుకూల స్టేషన్, గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే గోల్డ్ రేటింగ్ పొందింది. తిరుపతి రైల్వేస్టేషన్ అన్ని అధునిక సౌకర్యాలతో ప్రపంచస్థాయి స్టేషన్‌గా అవతరించే దశలో ఉంది. ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ కింద అంతర్జాతీయస్థాయి సౌకర్యాలతో తిరుపతి రైల్వేస్టేషన్ ఎదుగుతోంది. నగర వ్యవస్థాపకులు, పాలకులు దృష్టి గురించి అవగాహన కల్పించేందుకు ఈ ఏడాది విశ్రాంతి రైల్వే ఉద్యోగులచే వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించి, వారిచేత కేక్‌కట్ చేసి సత్కరించారు. రైల్వే ఉద్యోగులు, పిల్లలు, యువత, స్థానిక ప్రచలకు రైల్వేవ్యవస్థ స్థాపన చరిత్ర, దాని వారసత్వం, రైల్వేస్టేషన్ భవనం, ఇతర పరికరాల వంటి విలువైన ఆస్తుల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా రైల్వే అధికారులు తిరుపతి రైల్వేస్టేషన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

డ్రోన్ ఎగుర వేయడంపై స్పందించిన సివిఎస్ఓ



ప్రజాశక్తి- తిరుమల
తిరుమలలో కలకలం రేపిన డ్రోన్ కెమెరా వీడియో చిత్రీకరణ అంశంపై టీటీడీ స్పందించింది. హర్యానాకు చెందిన ఓ జంట తిరుమల నుండి తిరుపతికి ప్రయాణించే డౌన్ ఘాట్ రోడ్డులో 53వ మలుపు వద్ద నిల్చుని డ్రోన్‌ను ఎగురవేసి వీడియో చిత్రీకరిస్తూ మీడియా ప్రతినిధి కంట్లో పడ్డాడు. మూడంచెల భద్రతా తనిఖీలను దాటుకొని, సదరు భక్తుడు తిరుమలకు డ్రోన్ కెమెరా తీసుకురావడంపై విజిలెన్స్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. కాగా మీడియా ప్రసారాల ద్వారా సమాచారం అందుకున్న టీటీడీ విజిలెన్స్ అధికారులు డ్రోన్ ఎగురవేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్దగల డ్రోన్‌ను సీజ్ చేశారు. భారత భద్రతాదళానికి సంబంధించిన దినేష్ ఉద్దేశపూర్వకంగా డ్రోన్ కెమెరా ఎగర వేయలేదని, దినేష్ రెండు నెలలుగా సెలవులు మీద దక్షిణ భారత దేశాన్ని పర్యటిస్తున్నారని తిరుమల నిబంధనలు అతనికి తెలియదని టీటీడీ ముఖ్యనిఘా మరియు భద్రత అధికారి నరసింహ కిషోర్ తెలిపారు. మొదటి ఘాట్ రోడ్డులో 53వ మలుపు వద్ద ఎగరవేసిన డ్రోన్ కెమెరాను సీజ్ చేశామన్నారు. మూడు గంటల పాటు దినేష్‌ను విచారించామన్నారు. బ్యాటరీతో నడిచే పూర్తి ప్లాస్టిక్ బాడీకి సంబంధించిన డ్రోన్ కెమెరా కావడంతో ఎలాంటి ప్రమాదం లేదన్నారు.

శ్రీసిటీని సందర్శించిన అడిషనల్ డీజీపీ

ప్రజాశక్తి -వరదయ్యపాలెం: ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఎడిజిపి), రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ అతుల్ సింగ్ శనివారం శ్రీసిటీని సందర్శించారు. ఆయన భార్య, ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ ఇంటీరియర్ డిజైనర్ ప్రియా సింగ్ కూడా ఈ సందర్శనలో పాల్గొన్నారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వీరికి సాదరస్వాగతం పలికి, శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలు, ఇక్కడ భద్రతా వ్యవస్థ వివరాలను వారికి వివరించారు. తమ పర్యటనలో శ్రీసిటీ పరిసరాలను చుట్టిచూడడంతో పాటు క్రియా విశ్వవిద్యాలయం, రాక్‌వర్త్, ఎవర్టన్, హంటర్ డగ్లస్ పరిశ్రమలను సందర్శించారు.

ఉపాధ్యాయ సంఘాల వితరణ

ప్రజాశక్తి -పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని విద్యా వనరుల శాఖలో సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు సిఆర్‌పి, మెసెంజర్లకు యుటిఎఫ్ జిల్లా, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు మండల నాయకులు నిత్యావసర వస్తువులు, బియ్యంను సంక్రాంతి సందర్భంగా శనివారం పంపిణీ చేశారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం, హరి, చెంచు రాజా, మండల నాయకులైన జయలక్ష్మి, విజయసాయిలు, రవీంద్రయ్య, వాసు, చినబాబు, శ్రీను, రమేష్, రవిచంద్ర, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణ సమీపంలోని టిడ్కో అపార్టుమెంటు వద్ద సిఆర్ రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ రోహిణి మహిళలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్య ఒక్కటే మార్గమని పిల్లలను బాగా చదివించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని లేకపోతే అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు వందన, శశిరేఖ, దేవిక , సుందరయ్య, రత్నం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నిరుపేద ముస్లిం యువతికి శనివారం బొజ్జల కుటుంబ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈనెల 2వ తేదీ శ్రీకాళహస్తి పట్టణం 22 వ వార్డు పరిధిలోని యన్టీఆర్ నగర్‌లో బొజ్జల రిషితారెడ్డి ఆధ్వర్యంలో 'ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నివాసముండే నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన షేక్ బాబు, షేక్ హసీనా దంపతులు తమ కుమార్తె వివాహ ఏర్పాట్లలో ఎదుర్కొంటున్న ఇబ్బందు లు తెలిపారు. ఆ పేద కుటుంబం ఆర్థిక సమస్య ను అర్థం చేసుకున్న రిషితా రెడ్డి యువతి వివాహ ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సొమ్ము ను వారికి ఆ వార్డు టీడీపీ ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి, వార్డు అధ్యక్షులు పూల శేఖర్, బూత్ ఇంచార్జి చెంబేటి బాలయ్య, వార్డు కార్యదర్శులు నున్నా అనూష, షేక్ సులేమాన్, మెదూరు శివకుమార్ ద్వారా అందించారు.

నేడు జల్లికట్టు

ప్రజాశక్తి -రామచంద్రపురం: తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుపల్లిలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం పశువుల పండగ (జల్లికట్టు) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొట్టమొదటి భోగి పండుగ రోజు జల్లికట్టు నిర్వహించడం విశేషం. పశువుల పండుగకు గ్రామంలో పశువుల దొడ్డు సౌండ్ సర్వీసెస్ ఏర్పాటుచేసి , రంగు కాగితాలతో విశేషంగా అలంకరించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు జల్లికట్టు ప్రారంభమవుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ జల్లికట్టు కి వివిధ జిల్లాల నుంచి సుమారు 500 పైగా, కోడెగిత్తలు 15 గుంపుల పశువులు పాల్గొంటాయి. సంక్రాంతి పండుగలు మొదటి రోజు కావడంతో జల్లికట్టును తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రేక్షకులు, జల్లికట్టు అభిమానులు, యువకులు భారీ స్థాయిలో హాజరు కానున్నట్లు సమాచారం. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

జగన్ పాలన అక్రమాలే: నరసింహ యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన అంతా అక్రమాలే అని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ వ్యాఖ్యానించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెత్తందారులపై పోరాడుతానని చెబుతూనే కనుమరుగైన పెత్తందారి పోకడలతో పాలన కొనసాగిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సిబిఐని తన జేబు సంస్థగా మునుపెన్నడూ లేని విధంగా ప్రతిపక్ష పార్టీ నాయకుల పై అక్రమ కేసులు బనాయించిన చరిత్ర జగన్ ది అన్నారు. జగన్ చేసిన పాపాలు ఎన్ని జన్మలెత్తినా పోవన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి పై లేనన్ని కేసులు ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై ఉన్నాయన్నారు. 2024లో టిడిపి జనసేన ప్రభుత్వం రానుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధితో కూడిన పాలన అందివ్వడానికి పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు కలిసి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వూకా విజయ్ కుమార్, జగన్నాథం, యశ్వంత్ రెడ్డి, గిరి, మునికృష్ణ, చెంగయ్య పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక సీసీఎన్ కళ్యాణ మండపంలో జనసేన నిర్వహించిన 'మన ఊరు–మన ఆట' సంక్రాంతి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు అందించారు. ఈ పోటీలకు శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. మొదటి బహుమతిని(బంగారు కమ్మలు) పెద్ద కన్నలి కి చెందిన జి.దయాని, రెండవ బహుమతిని(వెండి కుంకుమ భరిణే) శ్రీకాళహస్తి పట్టణంకి చెందిన నారాయణ గాయత్రి, మూడవ బహుమతిని(మిక్సర్ గ్రైండర్) శ్రీకాళహస్తి పట్టణంకి చెందిన యం.స్వరూప సాధించారు.విజేతలకు జనసేన నియోజకవర్గం ఇంచార్జి కోటా వినుత బహుమతులు అందించారు.

గిరిజనులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు : ప్రజా సాధికారిక సమితి ఆధ్వర్యంలో గుంజూస్ సంస్థ సహకారంతో నచ్చనేరి, చిందేపల్లి, రాజుల పాలెం, మరాఠిపురం గిరిజన కాలనీలలో షికార్లకు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సంస్థ కార్యదర్శి దేవేంద్ర కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 1500 రూపాయలు విలువైన నిత్యావసర సరుకుల పంపిణీ చేశామని తెలిపారు. గుంజుస్ సంస్థ ప్రతినిధులు, స్థానిక సర్పంచ్ పెంచలయ్య, ముని రామయ్య నాయకులు సిద్దయ్య, రంగయ్య, ఈశ్వరయ్య వాలంటీర్లు లక్ష్మీ,అరుణ, మునికుమార్ ప్రజా ప్రగతి ట్రస్ట్ శ్రీకాళహస్తి డివిజన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, గిరిజన నాయకులు డబ్బా పరుశ నాథ్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి -పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామంలో చింతంరెడ్డి గంగిరెడ్డి ఛారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను శనివారం సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, అయన సతీమణి ప్రభావతమ్మ దంపతులు సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుచూ మండలంలో అనేక పంచాయతీలలో వివిధ రకాల నిధులు తెచ్చి తాగునీటికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, ఎంపీపీ శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా, మండల వైసీపీ నాయకులు, ఎంపిటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కోనేటి'కి అభినందన వెల్లువ

ప్రజాశక్తి - పిచ్చా టూరు: వైసిపి తిరుపతి లోక్‌సభ స్థానానికి సమన్వయకర్తగా నియమితులైన కోనేటి ఆదిమూలంకి పుత్తూరు లోని తన స్వగృహంలో పలువురు వైసిపి నాయకులు శనివారం అభినందనలు తెలిపి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు వైసిపి మండల కన్వీనర్ కెవి చలపతి రాజు, పార్టీ ఉపాధ్యక్షులు రమేష్‌రాజు, సుబ్రహ్మణ్యంరెడ్డి, పాల పద్మనాభం, మోహన్, బాబురెడ్డి, శేఖర్, మునిచంద్రశేఖర్, చంద్రన్, గజేంద్ర,దాము రెడ్డి, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

తిరుచి వాహనంపై ఊరేగిన శ్రీ కళ్యాణ వెంకన్న

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): మండలంలోని శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రావణ శనివారం సందర్భంగా లక్ష్మి భూదేవి సమేత స్వామి బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేకువ జామున సుప్రభాత సేవతో స్వామిని మేల్కొల్పి సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, స్వామిని పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు.

గ్రావెల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

ఆర్డీవోకు మొరవపల్లి దళితుల వినతి

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం మొరవపల్లిలో అక్రమ గ్రావెల్ మాఫియాపై చర్యలు తీసుకుని గ్రావెల్ మాఫియాను అరికట్టాలని తిరుపతి ఆర్‌డిఓ యశ్వంత్‌కు గ్రామానికి చెందిన సంగీతం చెంగల్ రాయలు, దళితులు ఫిర్యాదు చేశారు. శనివారం చంద్రగిరి రెవెన్యూ, తహాశీల్దారు కార్యాలయానికి వచ్చిన ఆర్డీవో యశ్వంత్ కు దళితులు తమ గ్రామానికి ఆనుకుని ఉన్న పాలాటికోన చెరువుకు వెళ్లే బండి దారిలో కొంతమంది మట్టి మాఫియా అగ్రవర్ణాలకు చెందిన పెత్తందారులు జెసిబితో తవ్వేసి లారీలు, టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలించడమే కాకుండా చెరువుకు వెళ్లేందుకు దారి లేకుండా చేశారని ఫిర్యాదు చేశారు. తమ స్వాధీన అనుభవంలో ఉన్న ఎం కొత్తపల్లి గ్రామ లెక్క దాఖలాలోని సర్వేనెంబర్ 774/1 సర్వే నెంబరులో అక్రమంగా ప్రవేశించి మట్టి క్వారీని ఏర్పాటు చేస్తున్నారని సంగీతం చంగల్ రాయులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆర్డిఓ మట్టి అక్రమ రవాణా చేస్తున్న మాఫియాపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

ఆర్‌డివోకు ఫిర్యాదు చేస్తున్న దళితులు

19న 'రా..కదలిరా..' భారీ సభ

వెంకటగిరికి చంద్రబాబు రాక

మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

ప్రజాశక్తి -వెంకటగిరి : ఈ నెల 19 తేదీన వెంకటగిరి లో 'రా.. కదలి రా..' భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రానున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నివాసంలో శనివారం టిడిపి సమావేశం ఏర్పాటు చేశారు. తిరుపతి పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, టిడిపి జిల్లా నాయకులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , మాజీ మంత్రి నెలవల సుబ్రహ్మణ్యం, గూడూరు మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్, జిల్లా ముఖ్య నాయకులు, జన సైనికులు ఈ సమావేశానికి హాజరై కార్యక్రమ ఏర్పాట్లపై చర్చిం చారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19న వెంకటగిరిలో నిర్వహిస్తున్న 'రా..కదలి రా..' సభకు చంద్ర బాబు రానున్నారని, లక్షల్లో ప్రజలు రాబోతున్నారని, ఎలా వారికి సౌకర్యాలు కల్పించాలో చర్చించామన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి రాష్ట్రాన్ని కెజిఫ్ –3 గా మార్చుకొని సిలికా , తెల్ల రాయి , ఇసుక వదిలి పెట్టకుండా అక్రమంగా దోచుకుంటూ వెంకటగిరి నియోజక వర్గం, సర్వేపల్లి , గూడూరు నియోజకర్గాన్ని కెజిఫ్ –3 గా మార్చేశారని విమర్శించారు. బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీకి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందన్నారు.

కంటి ఆపరేషన్లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తమిళనాడు శంకర్ నేత్రాలయ వైద్య బృందం సౌజన్యంతో ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 1తేదీ వరకు పేద ప్రజల ప్రజలకు ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేయనున్నట్లు డాక్టర్ మోహన్ మల్లం పేర్కొన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా కాలిఫోర్నియాలో సేవలందిస్తున్న తాను జన్మనిచ్చిన సొంత ఊరైన తొండవాడ గ్రామానికి అనేక సేవ కార్యక్రమాలతో చేయూత అందించామన్నారు. గ్రామీణ ప్రజలకు కంటి చూపు మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేపడుతున్నామన్నారు. ఆధునిక సౌకర్యాలతో ప్రత్యేక థియేటర్ సౌలభ్యం కలిగిన రెండు బస్సులతో ఆధునిక టెక్నాలజీ వినియోగంతో కంటి శుక్లాల ఆపరేషన్లు, ఉచితంగా భోజన వసతి వుందని తెలిపారు. సుమారు 15 లక్షల ఖర్చుతో ఈ ఆపరేషన్లను చేస్తున్నా మన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులు ఉన్నవారు చికిత్సకు వచ్చే టప్పుడు వారు ఉపయో గించే మందులు తప్పని వెంట తీసుకురావాలన్నారు. వివరాలకు 9440077932, 98483158 లను సంప్రదించాలని సూచించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎం.శ్రీనివాసులురెడ్డి, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

ఏపీలో కాంగ్రెస్‌కు 130 స్థానాలు

- కాకినాడ లోక్‌సభ నుండి సీతారాం ఏచూరి పోటీ చేయాలి
- మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో 130 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందుతుందని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో స్పష్టమైన మార్పు కనబడుతోందని, ఉద్యోగాలు, మంచి భవిష్యత్తును ప్రజలు కోరుకుంటున్నారని ఈ రెండూ అధికార వైసిపి ఇవ్వలేక పోయిందన్నారు. ముఖ్యంగా నిరుపేద వర్గాల్లో, మైనారిటీల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కనిపించిన ఆశ నేడు ప్రజల మోముల్లో కనబడుతోందన్నారు. ఇండియా కూటమిలో భాగస్వామ్యులైన కమ్యూనిస్టు పార్టీలకు చెందిన వారు ఏపీలో బరిలో నిలబడాలని కోరారు. కాకినాడ లోక్‌సభ నుండి సిపిఎం జాతీయ నేత సీతారాం ఏచూరి, తిరుపతి అసెంబ్లీ నుండి సినీ హీరో చిరంజీవి, నగరి అసెంబ్లీ నుండి సిపిఐ జాతీయ నాయకులు నారాయణ బరిలో నిలవాలని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు. కాపులు ముఖ్యమంత్రి అయ్యే సముచిత సమయం ఇదేనని, కాంగ్రెస్ కాపులకు ఆహ్వానం పలుకుతోందన్నారు. కాపులను ముఖ్యమంత్రి చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవి శేష సాయి, నిజామాబాద్ బిజెపి పార్లమెంట్ సభ్యులు అరవింద్, టిడిపి నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు, వేరువేరుగా దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికే దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి, శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల నిజామాబాద్ బిజెపి పార్లమెంట్ సభ్యులు అరవింద్ మాట్లా డారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి, శేష వస్త్రంతో సత్కరించారు. టిడిపి నాయకులు దేవినేని ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసుకుని సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

పంపిణీ చేసిన ట్యాబ్‌లు చూపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బిఎన్‌కండ్రిగ మండలం కాటూరు ప్రాథమికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటకృష్ణయ్య, సీనియర్ ఉపాధ్యాయులు చెంగల్ రాయన్ చేతుల మీదుగా శనివారం అందించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు చెంగల్ రాయన్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన ఈ తరుణంలో పాఠ్య పుస్తకానికి అనుగుణంగా బైజూస్ కంటెంట్‌ను ప్రభుత్వం వేల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు అందించిందన్నారు. విద్యార్థులు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనకు అనుసంధానం చేసుకుని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ఈ ట్యాబ్ లలో ఇతరత్రా ఏ యాప్‌లు వాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న భానుప్రకాష్

యువత ఆరోగ్యానికి క్రీడలు ముఖ్యం: గాలి భాను ప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : యువత ఆరోగ్యానికి క్రీడలు ముఖ్యమని నగరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పదవ వార్డు చర్చి కాంపౌండ్ లో. తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటు ప్రారంభోత్సవంలో పాల్గొన్న గాలి భాను ప్రకాష్ చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటులో పాల్గొంటున్న వివిధ టీమ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, డి శ్రీనివాసులు, రూపేంద్ర, చిత్తూరు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు శరవణ, టిడిపి నాయకులు లక్ష్మణాచారి, భాస్కర్, అన్బు, ఈశ్వర్ యాదవ్, జి.గోపీనాథ్, హేమాద్రి, రఫీ, హమీద్ బాషా, సాయి, దేవా చైతు, మోహన్, యుగు, నవీన్, నాని పాల్గొన్నారు.

ముగ్గుల పోటీతో సంక్రాంతి సందడి

- విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్ : తుమ్మల గుంటలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు పోటా పోటీగా రంగవల్లులు తీర్చిదిద్ది కను విందు చేశారు. పదుల సంఖ్యలో మహిళ లు, విద్యార్థినులు పాల్గొన్న ఈ పోటీల్లో వేసిన ముగ్గులతో నేలపై హరివిల్లు విరిసింది. మహిళలు వేసిన ముగ్గులు అతిథులను, ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ అభినందించారు.

అరచేతి వేళ్లను కుంచెలుగా.. ఆకాశంలోని చుక్కలను అవనిపై చేర్చినట్టు అందమైన భావాలు కలిగిన అతివలు ముగ్గులు వేసి కనువిందు చేశారు. తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ముందు ముత్యాల ముగ్గుల పోటీలు.. విశేషంగా ఆకట్టుకున్నాయి. అతివలు తమ ప్రతిభను అర చేతితో అందంగా ఆవిష్కరించిన తరుణంలో ముచ్చటైన ముగ్గులు వెల్లివిరిసాయి. తుమ్మల గుంటలో నిర్వహించిన ముగ్గుల పోటీ విజయవంతమైంది. ఈ పోటీలో చంద్రగిరి నియోజకవర్గంలోని మహిళలు, బాలికలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమైన పోటీ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. న్యాయ నిర్ణేతలు ప్రథమ, ద్వితీయ, తృతీయ ముగ్గులను ఎంపిక చేశారు. మహిళలు వేసిన ముగ్గులను గంట పాటు నిశితంగా పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరచిన మూడు ముగ్గులను ఎంపిక చేశారు. ప్రథమ బహుమతి మిక్సీ, రెండవ బహుమతి కుక్కర్, మూడవ బహుమతి కిచెన్ సెట్, నాలుగవ బహుమతి సూట్ కేస్ లతో పాటు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.

తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని మంగళం గ్రామపంచాయతీ బిటిఆర్ పురం సంక్షేమ సంఘం, వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్వీ ఆయుర్వేదిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఆల్ ఇండియా రేడియో ఆకుల మల్లేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు అందించారు. మొదటి బహుమతి ఎం. నాగలత, రెండవ బహుమతి కే.లీలావతి, మూడో బహుమతి జి.కళ్యాణి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, రాధాకృష్ణ, రాంబాబు, చలపతి, మునిలక్ష్మి, తహ సున్నీసా బేగం, జయంతి, కల్పన, వెంకటేశం, గుణశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

క్రీడలతోనే ఆరోగ్య సంరక్షణ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆరోగ్య సంరక్షణకు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలను ప్రోత్సహిస్తూ కనుమూరు హరిచంద్ర రెడ్డి క్రికెట్ పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించడం అభినందనీయమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ పేర్కొన్నారు. గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో కనుమూరు హరిచంద్ర రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాస్టర్స్ క్రికెట్ లీగ్ పోటీలను ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, నిర్వాహకులు కనుమరు హరిచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే, డీఎస్పి, క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతో అవసరమని గత 14 సంవత్సరాలుగా కనుమూరు హరిచంద్ర రెడ్డి మాస్టర్స్ క్రికెట్ లీగ్ పోటీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారన్నారు. డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు ఎంతో మానసిక సంతృప్తి లభిస్తుందన్నారు. సంక్రాంతి సందర్భంగా ఇలాంటి క్రీడా పోటీలు జరగడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు కనుమూరు హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా నిరంతరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని పండుగ మూడు రోజులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మిత్రులు కూడా ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం సురేష్,రాజేంద్ర, నాగేశ్వర రావు, లవ కుమార్, విజయ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, డిఎస్‌పి క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

గూగుల్ సపోర్ట్‌తో టాలెంట్ స్ప్రింట్

మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రామ్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ, ట్రాన్స్‌ఫర్మేషనల్ డీప్‌టెక్ ప్రోగ్రామ్‌లను అందించడంలో మార్కెట్ లీడర్ టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ (డబ్ల్యుఈ) ప్రోగ్రామ్ లోని ఆరో ఎడిషన్‌ను ప్రారంభించింది. మహిళా ఇంజనీరింగ్ విద్యార్థులకు 200 సీట్లను అందుబాటులోకి తీసు కొచ్చిందని గూగుల్ వీపి జీఎం శివ వెంకట రామన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కెరీర్ ప్రోగ్రామ్ లో చేరే విద్యార్థులకు వంద శాతం స్కాలర్ షిప్‌తో పాటు స్కాలర్‌షిప్ సదుపాయం ఉందన్నారు. ఈ ప్రోగ్రామ్‌కి ఎంపికైన విద్యార్థులు గూగుల్ ఇంజనీర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లు, నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లకు యాక్సెస్ పొందు తారని మహిళా ఇంజనీర్లు తమ భవిష్యత్ సాంకేతిక ఉపాధి రంగాలకు బలమైన పునాదిని నిర్మించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కోణాలలో మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా సాగు తుందన్నారు. డబ్ల్యుఈ ప్రోగ్రామ్ అనే ది అత్యంత ప్రభావవంతమైన, టెక్ కెరీర్‌లను ఆశించే యువతులకు అవకా శాన్ని కల్పించడమే అన్నారు. టాలెంట్ స్ప్రింట్ ఫర్ ఉమెన్ ఇంజనీర్స్ ప్రోగ్రామ్ ద్వారా లింగ అంతరాన్ని తగ్గిస్తూ ఎన్నో అనుభవాలను నేర్పుతుందన్నారు. ఈ సందర్భంగా టాలెంట్ స్ప్రింట్ వ్యవస్థా పక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతను పాల్ మాట్లాడుతూ టాలెంట్ స్ప్రింట్‌లో ఔత్సాహిక మహిళా ఇంజనీర్లకు అవసర మైన వనరులు, అవకాశాలను కల్పించి, గత ఐదు కోహోర్ట్‌లలో లక్ష కంటే ఎక్కువ దరఖాస్తుదారుల్లో 950 మంది విద్యార్థులను తీసుకున్నామన్నారు. ఈ విద్యార్థులు గ్లోబల్ హ్యాకథాన్‌లలో కూడా పాల్గొన్నారని, అగ్రశ్రేణి సాంకేతిక సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు, అగ్ర విశ్వ విద్యాలయాలలో మాస్టర్స్ ప్రోగ్రామ్ లను అభ్యసిం చారన్నారు. దరఖాస్తుల స్వీకరణకు జనవరి18 చివరి తేదీ అన్నారు. మరిన్ని వివరాల కోసం9963980259, 9959154371 నంబర్లను సంప్రదించాలని కోరారు.

క్రైం న్యూస్

హత్య కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక కళ్యాణపురంలో గత నెల డిసెంబర్ 22 వ తేదీ మెడలోని బంగారు గొలుసు, తాళిబొట్టు అపహరణకు గురై శ్రీదేవి (49) హత్యకు గురైంది. ఈ కేసుకు సంబంధించి నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డిఎస్‌పి శ్రీనివాసులు మీడియాకు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ హత్యకు గురైన శ్రీదేవి మరది అల్లుడు చిరంజీవి, అతని అన్న లోకేష్ కలిసి హత్య చేసినట్లు గుర్తించారన్నారు. చిరంజీవికి శ్రీదేవి గతంలో 5 లక్షల అప్పుల ఇచ్చి, గట్టిగా ప్రశ్నించడంతో అప్పును ఇవ్వలేక డిసెంబర్ 23వ తేదీ కళ్యాణపురంలో శ్రీదేవి ఒంటరిగా వుండటం చూసి ఇంటికి వెళ్లి మళ్లీ అప్పు కావాలని ఇంట్లోకి ప్రవేశించారు. ఆపై ఆమె తలపై ఇనుప రాడ్ తో బలంగా కొట్టారు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆ తర్వాత ఆమెను ఉరి వేసినట్లు చిత్రీకరించారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఆమె బంధువులను విచారించారు. అసలు నిందితులను తక్కువ కాలంలో పట్టుకున్నట్లు, క్రైం ఛేదించిన సిఐ, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ శ్రీనివాసరావు, సిఐ లక్ష్మీ నారాయణ కలిసి అభినందించి, ఎస్‌ఐలకు వెంకట్ మోహన్, ఏఎస్ఐ, క్రైమ్ సిబ్బందికి రివార్డులు అందించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మండల పరిధిలోని ఆనేపూడి గ్రామానికి చెందిన ఒలిపి జనార్ధన్ (38) కుటుంబ కలహాలతో శనివారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఒలిపి జనార్ధన్ కుటుంబంలో చిన్నపాటి కలహాలు కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు వారి బంధువులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ తిరుమలరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను వాళ్ల బంధువులను అడిగి ఆరా తీశారు. మృతుడికి వివాహమై ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ తిరుమల రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ దొంగను పట్టుకుంటే.. చోరీ ముఠా పట్టుబడింది..

పజాశక్తి -తిరుపతి సిటీ: తీగ లాగితే డొంక కదిలింది..అన్న చందాన బైకును చోరీ చేసే వ్యక్తిని పట్టుకుంటే చోరీలకు పాల్పడుతున్న ఐదుగురితో కూడిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. తిరుపతి –రేణిగుంట రోడ్డులోని కాటన్‌మిల్ సీమపంలో రోడ్డుపక్కన పార్కింగ్‌చేసి ఉన్న ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించారు. దీన్ని పసిగట్టిన స్థానికులు వారిని పట్టుకునేందుకు వెళ్లారు. స్థానికులు రాకను గమనించి వారు పారిపోయేందుకు ప్రయత్నించగా ఒకరిని పట్టుకోగా, మరో వ్యక్తి పారిపోయాడు. స్థానికులు ఆ వ్యక్తిగా దేహశుద్ధి చేసి, అలిపిరి పోలీసులకు అప్పగించారు. పోలీసులు తమ విచారణలో పారిపోయిన వ్యక్తి గురించి వాకాబు చేశారు. ఆ వ్యక్తి ఉన్న చిరునామాను కనుగొని అదుపులోకి తీసుకునేందుకు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ చిరునామా గదిలో అతనితో పాటు పాతనేరస్తులు మరో ముగ్గురు ఉండడాన్ని గమనించి వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరు ఐదుగురు కలిసి ముఠాగా ఏర్పడి, నగర పరిసరాల్లో చోరీలకు పాల్పడే వారని తెలిసింది. ఈ మేరకు వీరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

మద్రాస్‌లోని హైకోర్టు న్యాయస్థానంలో
(మేధో సంపత్తి హక్కుల విభాగం)
(T) O.P.(TM) No. 394 of 2023
మెసర్స్ స్టార్ ప్లాస్టిక్స్ .....పిటిషనర్
వర్సెస్
శ్రీ వి. చంద్రశేఖర్ మరియు మరొకరు .....ప్రతివాదులు
టు,
శ్రీ వి.చంద్రశేఖర్, 61/5ఏ & 61/5బి, దేసురుఅగరం (గ్రామం & పోస్ట్), నగరి (మండలం), నగరి, చిత్తూరు–517591 .....1వ ప్రతివాది
పైన పేర్కొన్న ఒరిజినల్ పిటిషన్ (టిఎం) 04.01.2024న గౌరవనీయమైన మద్రాస్ హైకోర్టు ముందు విచారణకు వచ్చింది మరియు 07.02.2024న తిరిగి ఇవ్వదగిన పత్రిక ప్రచురణ ద్వారా మీకు నోటీసును ఆదేశించడం పట్ల ఆయన ప్రభువు సంతోషించారు.
గమనించాల్సిందే మనగా 07.02.2024 ఉదయం 10.30 గంటలకు మద్రాస్‌లోని గౌరవనీయమైన హైకోర్టు న్యాయస్థానం సమక్షంలో వ్యక్తిగతంగా లేదా మీ న్యాయవాది ద్వారా హాజరు కావాలి, లేని పక్షంలో ఒరిజినల్ పిటిషన్ (టిఎం)ను విచారించి మరియు మీకు పరోక్షంగా తీర్మానించబడును.
ఎ.స్వామినాథన్
పిటిషనర్ తరపు న్యాయవాది

IN THE COURT OF SENIOR JUDGE:: GUDURU
I.P.NO. 37 /2023
Balubadi Suresh .... Petitioner
Vs
1. Gedi Indramma
2. Amuru Seenaiah
3. Jana Padma
4. Kattamreddy Janardhan Reddy
5. Yeddala Krishna Reddy
6. Batta Ramanaiah
7. Nedrambakam Balasubramanyam
8. Kollapudi Sumathi
9. Gedi Balarami Reddy
10. Kinnera Yasodhamma ......Respondent
జనరల్ నోటీసు
పై నెంబరు పిటీషనరు తననీ Insolventగా తీర్మానించమని కోరుతూ పైన తెలిపిన కోర్టులో డెటార్ ఐ.పి.నెం.37/2023ను తాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి. విషయమై ఎవ్వరికైన అభ్యంతరములు వున్న యెడల తె.28-02-2024 దిన ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలసిందిగా ఇందుమూలముగా తెలియజేయడమైంది.
సి.రఘునాథరెడ్డి
పిటీషనరు తరపు న్యాయవాది, గూడూరు

మహారాజశ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
I.P.NO. 11 OF 2021
Sali Raghavaiah .... Petitioner
Vs
1. Aruru Jayaramaiah & 7 Others ......Respondent
To
Devareddy Sudheer Reddy (R.7.)
C/o. Sri Sai Venkateswara Aqua Feeds and Chemicals, Main Road,
Kota Village & Mandal
Tirupati Dist.,
నోటీసు
పిటీషనరు Insolvent గా డిక్లేర్ చెయ్యుమని కోరుచూ పిటిషను దాఖలు చేసియున్నందున ఇందు విషయమై మీకు అక్సేపనులున్న యెడల మీరు 2024 సంll జనవరి నెల 29 తేదీన 10.00 గంటలకు యీ కోర్టులో మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారాగానీ, పై కోర్టులో హాజరై అక్సేపణలు వున్న యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి
పిటీషనరు తరపు న్యాయవాది.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO. 23 OF 2023
Andhra Pragathi Grameena Bank, Guduru Main Branch (Rep. by its Branch Manager) .... Plaintiff
Vs
1. Munthala Amaravathi & 2 Others ......Defendants
To
Munthala Narayana (D.2.), S/o. Late Munthala Nagaiah, R/o. Chilamanchenu Village, Ozili Mandal, Tirupati Dist.,
దావా నోటీసు
పై నెంబరు దావాలో పరిహారంలోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.15.-02-2024 దికి వాయిదా వేసివున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు తీరు స్వతహాగాగానీ, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారాగానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరపు న్యాయవాది.

In The Court of the Additional Senior Civil Judge of Tirupati
E.P.No.44/2023, O.S.No. 76/2019
L.Ramachandra Reddy ..Decree Holder
V/s
K.Vijaya Kumari and another ..Judgment Debtors
NOTICE TO THE JUDGMENT DEBTOR NO.2
C.Sreepathi Babu S/o C.Ramanaiah, Working as Head Master Municipal Corporation High School, R.S. Mada Street, Behind West Police Station, Tirupati Town and Urban Mandal, Tirupati District.
Please take notice that the above Execution Petition filed by the Decree Holder against you for the sale of the attached properties before judgment in I.A.No.320/2019 is posted on 29.01.2024 for your appearance. If you fail to appear before the above court the case will be decided in your absence.
Hearing Date: You should appear before the said court on 29.01.2024 at 10.30 A.M. either in person or through an Advocate
B.NARAHARI REDDY
Advocate for Plaintiff, Tirupati